05ATP27_05ATP27.qxd 23-01-2024 PM 10:41 Page 1



## పట్టురైతుల ఆందోళనకు గోనుగుంట్ల వర్గీయుల మద్దతు

ధర్మవరం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త


పట్టురైతుల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న గోనుగుంట్ల వర్గీయులు

పట్టురైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలను గత ఐదు సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చేస్తున్న ఆందోళనకు గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు మద్దతు తెలిపారు. మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు నాయకులు పట్టుగూళ్ళ మార్కెట్‌వద్దచేస్తున్న ఆందోళనా శిబిరంవద్దకు వెళ్ళి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ రైతుల పక్షాన నిలవాల్సిన ప్రభుత్వం వారిని అన్నివిధాలా దగా చేసిందని వారు వాపోయారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైన రైతులకు అండగా ఉంటామని తెలపాలని తమతో చెప్పినట్లు వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టురైతులు చేస్తున్న ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు గోనుగుంట్ల తెలిపినట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు డిష్‌రాజు, చంద్ర, అరవిందరెడ్డి, దుస్సా క్రిష్ణ, నారాయణస్వామిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ పుట్టిన రోజు వేడుకలు

**- యువగళం ద్వారా ప్రజా సమస్యలపై పూర్తి పరిపక్వత చెందిన నారాలోకేష్ - భవిష్యత్తు తరాలకు గొప్ప నాయకుడిగా ఎదిగిన నారాలోకేష్ : మాజీ ఎమ్మెల్సీ గుండుమల**

మడకశిరటౌన్, జనవరి 23 ప్రభాతవర్తా


లోకేష్‌బాబు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కార్యకర్తలు

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మ దిన సందర్భంగా మడకశిర నియో జకవర్గం తెలుగు దేశంపార్టీ మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పట్టణంలో బాలాజీ నగర్ తేదేపా కార్యాల యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నారా లోకేష్ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు నడుమ కేక్‌ను కట్ చేసి నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర తేదేపాఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా నారాలోకేష్ రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కొచ్చారని ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, సత్యసాయి జిల్లా మైనార్టీఅధ్యక్షులు భక్తర్, సత్యసాయి జిల్లాఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు గోవిందప్ప, కన్వీనర్ లక్ష్మినారాయణ, సర్పంచునాగరాజు, కౌన్సిలర్లురాజా, ఉమాశంకర్, శ్రీనివాసులు, కార్యదర్శి పుల్లయ్యచౌదరి, మాజీకోఆప్షన్ మెంబర్స్ ఎన్నిరప్ప, తెలుగుయువత నాయ కుడు తిమ్మరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, కిష్టప్ప, వెంకటాద్రి, నరసింహప్ప, మార్కెట్‌బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్‌షిప్‌కోసం అవగాహన

అగళి, జనవరి 23 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న వార్డెన్ బాషా

నేషనల్ స్కాలర్‌షిప్ 9వ తరగతి విద్యార్థులకు ఆ స్కాలర్‌షిప్‌పై వెనుక బడిన తరగతుల హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా అగళి ఉన్నత పాఠశాలతో పాటు అగళి ఆదర్శ పాఠశాల, ఇరిగేపల్లి ఉన్నత పాఠశాల మధూడి ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై నేషనల్ స్కాలర్‌షిప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వివరాలను ప్రధానోపా ధ్యాయులకు వివరించారు. ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకుంటే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వీటికి దరఖాస్తు చేసుకునే విధంగా మాతోపాటు హెచ్‌ఎంలు, ప్రధాన భూమిక పోషించాలని సూచించాలని సూచించారు.

## సామాజిక తనిఖీ నిష్పక్షపాతంగా జరిగేనా..?

గుడిబండ, జనవరి 23 ప్రభాతవార్త


సామాజిక తనిఖీ చేపడుతున్న దృశ్యం

మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులు సామాజిక తనిఖీ నిష్పక్షపాతంగా జరిగేనా అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు తదితర నగరాలకు వలస వెళ్లిన వారి పేరిట ఉపాధి బిల్లులు రావడం పట్ల గ్రామాల్లో ప్రజలు ఆశ్చర్యంవ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్ శాఖ హార్టికల్చర్ సర్వశిక్షా అభియాన్ తదితర పనులలో కూడా సామాజిక తనిఖీ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మరి సామాజిక తనికీ అధికారులు ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి తూతూ మంత్రంగా నిర్వహిస్తారా లేక పకడ్బందీగా తనిఖీ నిర్వహించి ప్రభుత్వం సొమ్మును పక్కదారి పట్టకుండా చూస్తారా వేచి చూడాలి.

## ప్రభుత్వ హామీపై హర్షం

హిందూపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని గత 42 రోజులుగా సమ్మె చేపట్టారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జూలై నుండి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని హామి ఇవ్వడంపై అంగన్‌వాడీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 12 నుండి 42 రోజుల పాటు సమ్మె చేపట్టడం జరిగిందని దీంతో ఆదివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం మా సంఘాలతో జరిపిన చర్చలు సఫలం కావడంతో తాము విధుల్లోకి చేరుతున్నామని తెలిపారు. అదేవిధంగా సమ్మెలో కార్మికులపై పెట్టిన కేసులు కూడా ఎత్తివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సమావేశంలో సాంబశివ, లావణ్య, శోభరాణి, శ్రీనివాసులు, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## సీయం కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు సీపీఐ నాయకుల యత్నం..!

**-మారువేషాల్లో వచ్చిన వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు-రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ విఫలమైందన్న జిల్లా కార్యదర్శి సి.జాఫర్**

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త


సీయం కాన్వాయ్‌ను అడుడ్డకునేందుకు యత్నించిన సీపీఐ నాయకులను లాగేస్తున్న పోలీసులు


అరెస్టు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఇతర నాయకులు

నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ మంగళవారం ఉరవకొండ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకోవడానికి యత్నించిన సీపీఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల నుండి రోడ్డు మార్గన సీయం సభా వేదిక వద్దకు వెళుతున్న క్రమంలో మారువేషాలలో వచ్చిన సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, కార్యవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి తదితరులను ఒక్కసారిగా కాన్వాయ్‌కు అడ్డుపడేందుకు యత్నించడంతో అప్రమత్తమైన పోలీసులు వారిని పక్కకు లాగిపడేశారు. నాయకులను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి సీయం పర్యటన ముగిసేంతవరకు స్టేషన్‌లోనే నిర్బధించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఖరీఫ్, రబీ పంటలకు తీవ్రనష్టం జరిగి రైతులు కుదేలయ్యారని అయితే కరువు మండలాలను ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందితప్ప ఇప్పటి వరకు కరవు నివారణ చర్యలు చేపట్టి రైతులను ఆదుకునే ప్రయత్నమే చేయలేదని వాపోయారు. గత ఏడాది నవంబర్ 12న కేంద్ర కరువు బృందాలు పంకజ్ యాదవ్ నేతృత్వంలో 12 మంది ఐఏఎస్ అధికారులు రెండు రోజులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో తూతూమంత్రంగా పర్యటించి కరువును పరిశీలించి వెళ్లారని వారు కేంద్రానికి ఏం నివేదిక ఇచ్చారో కూడా ఇప్పటివరకు తెలియదన్నారు. కూడేరు మండలంలోనే కేవలం ఏడాది కాలంలోనే 12 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇలాంటి ఆత్మహత్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందన్నారు. సీయం జగన్ ఆర్‌బీకే సెంటర్లతో రైతులకు అన్ని సమకూరుస్తున్నామని చెబుతున్నారని అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఒక్క తడి నీళ్ళు ఇస్తే పంటలు చేతికందుతాయని జీబీసీ ఆయకట్టు రైతులు ఆందోళనలు చేస్తే పట్టించుకోని దౌర్భాగ్య ప్రభుత్వమిదని వాపోయారు. సీయం జగన్ గడప గడపకు మన ప్రభుత్వంకు బదులు పొలం పొలానికి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించివుంటే రైతుల దయనీయ పరిస్థితులు తెలిసేవన్నారు. 2017లో 890 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టి సామూహిక బిందు సేద్యంను జగన్ ప్రభుత్వం మూలనపడేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదరి ్శ కె.మనోహర్, ఏఐవైఎఫ్ నాయకులు సంతోష్‌కుమార్, ఆనంద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీయం రాక సందర్భంగా కొనసాగిన ముందస్తు అరెస్టులు..!

**-సీయం పర్యటన ముగిసేంతవరకు పార్టీలు, ఉపాధ్యాయ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకుల నిర్బంధం**

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త


టీడీపీ నాయకులకు నోటీసులు ఇస్తున్న పోలీసులు


యుటీఎఫ్ నాయకులను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచిన దృశ్యం

ముఖ్యమంత్రి ఉరవకొండ పర్యటన సందర్భంగా మంగళవారం పోలీసులు వివిధ రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ, విద్యార్థి, ప్రజా, కుల సంఘాల నాయకులను అరెస్టు చేశారు. నాయకులకు ముందస్తు నోటీసులు అందించి అర్ధరాత్రి నుంచే వారిని అరెస్టుచేసి ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు పోలీస్ స్టేషన్లలో సీయం పర్యటన ముగిసేంత వరకు నిర్బంధించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ నియంతృత్వ పాలన కొనసాగుతోందని సమస్యలు చెప్పుకోవడానికి కూడా వీలులేకుండా పోయిందన్నారు. రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులమన్నట్టు తమను ఇళ్లవద్దకు వచ్చి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తరలించారని వాపోయారు. అరెస్టు అయిన వారిలో టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద, నర్రా కేశన్న, పి.రాజేష్, యం.రామాంజినేయులు, పాల గోవిందు, సీపీఐ నాయకులు సి.జాఫర్, బి.కేశవరెడ్డి, జె.మల్లికార్జున కె.మనోహర్, సీపీఎం నాయకులు ఎ.రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పి.రాము, ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షులు జె.చెన్నప్ప, కార్యదర్శి కౌకుంట్ల సురేష్, జీవీహెచ్‌ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మీనుగ గోపాల్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు మధు, యుటీఎఫ్ నాయకులు ఆర్.రామప్ప చౌదరి, పి.సంజీవకుమార్, సి.నాగరాజు, తదితరులు ఉన్నారు.

## నారా లోకేష్‌బాబు జన్మధిన వేడుకలు

తనకల్లు, జనవరి 23, ప్రభాతవార్త:


నారా లోకేష్ పుట్టిరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మధినం సందర్భం గా కదిరి నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు తనకల్లు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు లోకేష్‌బాబు జన్మధిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల టిడిపినాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యువగళం పాదయాత్రలో భాగంగా రాష్ట్రంలోయువనాయకుడి జన్మదిన కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగాజరిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, మాజీ కన్వీనర్ బీగం శంకర్, కావడి ప్రవీణ్‌కుమార్, నాగభూషణం, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిజిమల్లికార్జున, రవి, సరోజమ్మ, శోభ, రమణయ్య, శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిన్నప్ప, దస్తగిరి, దాము, రెడ్డిఖాన్, ప్రసాద్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## 5 కుటుంబాలు వైసిపిలోకి చేరిక

తాడిపత్రిరూరల్, జనవరి 23 ప్రభాతవార్త

మండలంలోని తలారిచెరువు గ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి కుటుంబాలతో పాటు మరో మూడు కుటుంబాల వారు టిడిపి పార్టీ వీడి వైసిపిలో చేరారు. కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి

నల్లచెరువు, జనవరి 23, ప్రభాతవార్త:


మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి నివాసంలో కలిసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు పెద్దరెడ్డి రామ చంద్రారెడ్డి ఉరవకొండ నియోజకవర్గానికి వెళ్ళి అక్కడ నాలుగో విడత వైసిపి ఆసరా నిధులను విడుదల చేసిన సియంని కలిసి తిరుగుప్రయాణంలో నల్లచెరువు మండలానికి చెందిన మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి నివాసానికి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ అందిరికీ కలుపుకొని సమన్వయంగా పనిచేయాలని, పార్టీని ముందుకు తీసుకెళ్ళాలని ఆయన తెలిపారు. ఈ స్వాగత కార్యక్రమంలో నల్లచెరువు మండల వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.

## రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన డేగల

శింగనమల, జనవరి 23 ప్రభాతవార్త


మాట్లాడుతున్న డేగల కృష్ణమూర్తి

రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ కార్యవర్గ సమావేశం పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీ య అధ్యక్షులు వైవివి రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మి ముత్యాలరావు అధ్యక్షతన విజయవాడలోని బాలచొవ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశానికి రాష్ట్రపంచాయితీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదిన గాంధీ వర్ధంతి సందర్భంగా తాడోపేడో తేల్చుకుందాం అన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచులు అందరూ పార్టీలకు అతీతంగా పాల్గొనాలన్నారు.

## నూతన సాగు పద్దతుల పై రైతులతో చర్చా గోష్ఠి

బుక్కరాయసముద్రం, జనవరి 23 ప్రభాతవార్త



సమావేశంలో పాల్గొన్న వ్యవసాయశాస్త్రవేత్తలు,ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ఆచార్య యన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ పరిశోదనా స్థానం రేకులకుంటలో మంగళవారం కిసాన్‌మేళా ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కిసాన్ మేళలో నూతన సాగు పద్దతుల పై వివిద గ్రామాలనుండి వచ్చిన రైతులతో శాస్త్రవేత్తలతో చర్చా గోష్ఠి నిర్వహించారు. అనంతరం వ్యవసాయ క్విజ్‌ను ఏర్పాటు చేశారు. రైతులకు ఉత్తమ ప్రతిభ కనపరచిన రైతులకు బహుమతులు అందజేశారు. ప్రదర్శనలో ఏర్పాటుచేసిన వివిద స్టాల్స్ వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా ఉపకులపతి డాక్టర్ శారదాజయ లక్ష్మిదేవి, ఎంపీపీ దాసరి సునీత, వైస్ ఎంపీపీ నాకే విజయలక్ష్మి, పరిశోదనా సంచాలకులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుబ్బరామిరెడ్డి, విస్తరణ సంచాలకులు పాలక మండలి సభ్యులు డాక్టర్ మల్లికార్జున రెడ్డి, మురళీధర్‌రెడ్డి, డాక్టర్ పద్మాలత, డిఎంలు వెంకటేశ్వర్లు, నంధ్యాల వ్యవసాయ పరిశోదన సభ్యులు ఆలమూరు సుబ్బారెడ్డి, క్రిష్ణమూర్తి, బుక్కరాయసముద్రంమండల ఉధ్యానశాఖ అదికారి శైలజ తదితిరులు పాల్గొన్నారు.

## జెఎల్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం సారధి, యూత్ ఐకాన్, పీపుల్స్ లీడర్ నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్‌బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో అర్బన్‌బ్యాంకులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీనియర్ రాష్ట్ర నాయకులు గడ్డం సుబ్రమణ్యం హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కురుగుంటలోని అంధ వికలాంగుల ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమంతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం నారా లోకేష్ అయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని రైల్వేఫీడర్ రోడ్డులోని గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ దేరంగుల వెంకటాద్రి, విజి లోకనాథ్, మణి, సుబ్రమణ్యం, ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, అనిల్‌నాయుడు, సునీల్‌రాయల్, శంకర్‌నారాయణ, ఉదయ్‌కుమార్, మహమ్మద్‌ఖాజా, ఆకుల్ యాదవ్, నారాయణరాయల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

అనంతపురం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త


కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

జాతీయ తెలుగు దేశం ప్రధాన కార్య దర్శి, డైనమిక్ లీడర్ నారా లోకేష్ జన్మ దిన సందర్భంగా విజయవాడలో జన్మదిన వేడుకలు సీనియర్ హై కోర్టున్యాయమూర్తి గొట్టిపాటిరామకృష్ణ కార్యాలయంలో కాలవ శ్రీనివాసులు, పార్థసారది ఆధ్వర్యంలోజరిగాయి. ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ బుగ్గయ్య చౌదరి బివి వెంకటరాముడు ప్రకాష్‌నాయుడు రాష్ట్ర క్రిష్టియన్ అధ్యక్షులు స్వామిదాస్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ నగర అధ్యక్షులు కృష్ణకుమార్, నాయకులు మణికంతబాబు, సద్దల చెన్నప్ప ఎల్లుట్ల వెంకటస్వామి, మరూర్ గోపాల్, అశోక్‌నగర్ శీన, పుట్లూరు నారాయణస్వామి, కూచి హరి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా

అనంతపురం న్యూటౌన్, జనవరి 23 ప్రభాతవార్త

ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాల, ప్రభుత్వ కళాశాల అటానమస్ అనంతపురం జెకెసి ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ, యువత, యువకులకు ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ నెల 25న గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కావున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇతర వివరాలకు 9381295882లో సంప్రదించాలన్నారు.

## రోసిరెడ్డి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది

**- ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి**

శింగనమల, జనవరి 23 ప్రభాతవార్త


రోసిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలోని ఏకుల నాగేపలి ్లగ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ తెలుగు అధికార ప్రతినిధి కోటిరెడ్డి తండ్రి రోసిరెడ్డి మంగళవారం ఉదయం హటాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రోసిరెడ్డి పార్తివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. దైర్యంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బండి పరుశు రామ్, సతీష్ రాయల్, బండి పరుశురామ్, ప్రసాద్‌నాయక్, దండు ప్రకాష్, వడ్డే పవన్, సోము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

శింగనమల, జనవరి 23 ప్రభాతవార్త


కేక్‌కట్ చేస్తున్న టిడిపి నేతలు

తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, అధికార ప్రతినిధి బండి పరుశురామ్, బిసి సెల్ బెస్త నారాయణస్వామి, మండల తెలుగు యువత కాయల సురేష్ యాదవ్, సతీష్ రాయల్, ప్రసాద్‌నాయక్, దండు ప్రకాష్, వడ్డే పవన్, శీనానాయక్, నరసింహనాయక్, కాయల శివశంకర్, రమేష్‌నాయక్, కుళ్లాయప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ జన్మదిన సందర్బంగ బ్రెడ్లు పండ్లు పంపిణీ

బుక్కరాయసముద్రం, జనవరి 23 ప్రభాతవార్త


వృద్దులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన సందర్బంగ శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణమండపంలో మండల టిడిపి నాయకులు కేక్‌కట్‌చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వనికి ముచ్చెమటలు పట్టాయని, జగన్ పాలనలో జరుగుతున్న అరాచకాలను చూపి రాష్ట్రప్రజలను చైతన్యంచేసి వైసీపీ ప్రభుత్వం పై ప్రజాస్వామ్య బద్దంగా దండయాత్ర ,చేపట్టారు. బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ చౌడేశ్వరిదేవి దేవాంగ వృద్దాశ్రమంలో వృద్దులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి, రైతువిభాగ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, మాజీ మండల కన్వీనర్ ఆదినారాయణ, మండల అధికారప్రతినిధి ఓబులపతి, కొర్రపాడు ఎంపీటీసీ ఆదినారాయణ, మాజీ డీలరు లక్ష్మినారాయణ, గంగాధర్, కొండాపురం వైస్ సర్పంచు నారాయణస్వామి, రవి, బాలు తదితిరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జనవరి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఏపిఓఎస్ఎస్) ద్వారా 2023 -2024 విద్యా సంవత్సరంకు సంబంధించి 10వ తరగతి, ఇంటర్మీ డియెట్ తరగతులలో రెండో విడత అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపిఓఎస్ఎస్) సంచాలకులు ఈ నెల 22న నోటిఫికే షన్ జారీ చేయడం జరిగిందని డిఈఓ వి.నాగరాజు, ఏసి గోవిందనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో చేరుటకుగాను 14 సంవత్స రాలు నిండిన వారికి, ఇంటర్మీడియెట్ చేరుటకుగాను 10వ తరగతిపాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేయుటకు అర్హులన్నారు. ఈ నెల 22న రిజిస్ట్రేషన్, అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 30లోపు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదనపు సమాచారం కోసం వెబ్‌సైట్ లేదా జిల్లా విద్యాశాఖ ఓపెన్ స్కూల్ కార్యాలయంలో కానీ లేదా మీకు సమీపంలోని ఎఐ సెంటర్‌ను సంప్రదించి పూర్తి వివరాలను పొందాలన్నారు.

## సామాజిక భావోద్వేగ అభ్యసనంపై మూడు రోజుల శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 23 ప్రభాతవార్త

విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని, గౌరవాన్ని పెంపొందించడానికి సామాజిక భావోద్వేగ అభ్యసనం అవసరమని కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. సామాజిక భావేద్వేగ అభ్యసనంపై అధ్యాపకులకు మూడు రోజుల శిక్షణ నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు రోజువారీ జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని, తద్వారా అనేక మానసిక రుగ్మతల భారిన పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, కమిషనర్, నోడల్ కేంద్ర అధికారి లక్ష్మికాంత్, వైస్ ప్రిన్సిపాల్ శశాంక్‌మౌళి, శిక్షణాధికారులు డాక్టర్ నీరజ, గోపాల్‌నాయక్, యశోధ, గంగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

శింగనమల, జనవరి 23 ప్రభాతవార్త


కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు కేక్ కట్ చేసి నారాలోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల మాజీ మండలకన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానందనాయుడు, బోయ సత్యానారాయణ, రహంతుల్లా మట్లగొంది సర్పంచు రమేష్, రాజశేఖర్ యాదవ్, నారాయణస్వామి, గోపాల్, ఎరిస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 23 ప్రభాతవార్త


నేతాజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 127 జయంతి ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు ఉమా మాట్లాడుతూ.. 21 సంవత్సరాల వయస్సు నుంచి స్వాతంత్ర్య పోరాటంలో చేరి ఆజాద్ హింద్ ఫోజ్‌ను స్థాపించి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటీష్ వారికి ముచ్చెమటలు పట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ఎం మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, సిబ్బంది ఇంతియాజ్ అహ్మద్, శిరీస్, ఇందిరమ్మ, హేమామాలిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

07ATP23_07ATP23.qxd 23-01-2024 PM 10:44 Page 1



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి కౌన్సిలర్లు, నాయకులు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 23 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా టిడిపి కౌన్సిలర్లు కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపార్టీ పట్ల ప్రజలు విసుగుచెందారని మరో రెండు నెలల్లో ఆంధ్రాకు పట్టిన దరిద్రం పోయి మంచి రోజులు వస్తాయన్నారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుందన్నారు. జె.సి అశ్మిత్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రహీం, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, మల్లికార్జున, షెక్షావలి, తలారి అరుణ, జింకా లక్ష్మీదేవి, రేష్మపర్వీన్, జ్యోతి, టిడిపి నాయకులు బల్లు కంబగిరిరాముడు, బూర్గుల రాముడు, ఉస్మాన్‌హాజీ, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని యాడికి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలోని 2వ సచివాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల గ్రామ ప్రజలకు మేలు చేకూరుతుందని అనంతపురం నుండి ప్రత్యేక వైద్యాధికారులతో చికిత్సలు నిర్వహించడం, ఏదైనా అనారోగ్య సమస్య వున్నట్లు అయితే వారిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి పంపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పందు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి అవుకు నాగరాజు, వార్డు సభ్యులు గుంత తిరుపతి, గజ్జి బాలపెద్దయ్య, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్‌సి సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, వైద్యసిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బుక్కాపురంలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**యల్లనూరు, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని బుక్కాపురం గ్రామంలో మంగళవారం వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని కేంద్ర ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సచింద్రకుమార్‌పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఇందులో భాగంగా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను హాజరైన ప్రజలకు హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన, సిహెచ్ఒ లక్ష్మినారాయణమ్మ, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ హరి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, దిలీప్, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



క్రీడాకారులకు బ్యాడ్మింటన్ కిట్స్ అందచేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశ భవనంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్ చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్లను అందచేశారు. మండల స్థాయిలో వరుసగా క్రికెట్ టోర్నమెంట్‌లో యాడికి-1 సచివాలయం, కబడ్డీ టోర్నమెంట్‌లో యాడికి-2 సచివాలయం, వాలీబాల్ టోర్నమెంట్‌లో యాడికి-4 సచివాలయం, షెటిల్ టోర్నమెంట్‌లో రాయలచెరువు-2 సచివాలయానికి చెందిన క్రీడాకారులు గెలుపొందినట్లు ఎంఇఒ కాశెప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్రబాబు, వీరేష్, ఓబులమ్మ, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాల్లో అన్నదానం

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**



వృద్ధులకు భోజనం వడ్డించిన దృశ్యం

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని అగాపే, లీలావతి వృద్ధాశ్రమాల్లో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అగాపే వృద్ధాశ్రమంలో, రాయలచెరువుకు చెందిన ఈశ్వరయ్య కుమారుడు సాయికృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో చరణ్, సాయికృష్ణ కుటుంబసభ్యులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

-కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 23 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 32వవార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని తలారిచెరువు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్దిని వివరించడంతో పాటు ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఫించన్లు సక్రమంగా అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీతో అంగన్‌వాడీల హర్షం



కేక్ తినిపిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 23 ప్రభాతవార్త**

అంగన్‌వాడీకార్యకర్తలు, హెల్పర్ల డిమాండ్లను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామి ఇవ్వడంతో అంగన్‌వాడీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 12 నుండి 42 రోజుల పాటు సమ్మె చేపట్టడం జరిగిందని దీంతో ఆదివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం మా సంఘాలతో జరిపిన చర్చలు సఫలం కావడంతో తాము విధుల్లోకి చేరుతున్నామని తెలిపారు. అదేవిధంగా సమ్మెలో కార్మికులపై పెట్టిన కేసులు కూడా ఎత్తివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, లావణ్య, శోభరాణి, శ్రీనివాసులు, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# 22 మద్యం బాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

**యల్లనూరు, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని మేడికుర్తి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని మంగళవారం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 22 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తేదేపా నాయకులు

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు, దేరంగుల నాగశేఖర్, శ్రీనివాసులు, ఆదియాదవ్, గండికోట లక్ష్మణ్, తేదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని రాయలెరువు గ్రామంలో లయన్స్‌క్లబ్, లియోక్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ కార్యాలయంలో బుధవారం ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, ఇస్మాయిల్ తెలిపారు. బెంగుళూరు శంకర ఆసుపత్రి వైద్యబృందం చేత ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రజలు ఈ మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియచేశారు.

# నేడు ఆర్టిసి డిపోలో డ్రైవర్ల దినోత్సవం

**కదిరి, జనవరి 23 ప్రభాతవార్త**

వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి డ్రైవింగ్ పద్దతుల్లో రహదారిపై బస్సులను నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానానికి చేర్చుతున్న డ్రైవర్లను నేడు బుధవారం స్థానిక ఆర్టిసి డిపోలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బి.మైనుద్దీన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు భద్రత మాసోత్సవాలలో ఎలాంటి ప్రమాదాలు నిర్వహించని 56 మంది డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.1200 ప్రకారం రూ.67,200లను జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ మంజూరు చేశారని, మంజూరు చేసిన నగదును అవార్డులను ఈనెల చివరికల్లా బ్యాంకు ఖాతాల్లో జమా చేస్తున్నట్లు డిపో మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్లు మోకా హరిమోహన్‌లు తెలిపారు.

# మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

- విజయోత్సవ సభలో అంగన్‌వాడీలు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రభుత్వం అనేక రకాలుగా తమపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నా మా సమ్మెకు మద్దతు తెలిపి మాలో ఆత్మస్థైర్యాన్ని నింపిన వారిదే ఈ విజయం అని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. స్థానిక ఐటిటి కళాశాల ప్రాంగణంలో మంగళవారం సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఓడీసి ప్రాజెక్టు పరిధిలోని ఓడిసి, అమడగూరు, నల్లమాడ మండలలాకు చెందిన అంగ్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంలో భారీ కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ....అనేక రకాలుగా బెదిరింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడినప్పటికి మొక్కవోని దీక్షతో 42 రోజుల పాటు ఐక్యంగా ప్రభుత్వంతో పోరాడడం అంగన్‌వాడీలకే సాధ్యం అయిందన్నారు. ఈ సమ్మెలో తమకు మనోధైర్యాన్ని అందించి ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతుగా నిలిచిన వివిధ రాజకీయ పార్టీలకు, వివిధ సంఘాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయప్ప, శ్రీరాములు అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాల్లు రంగమ్మ, మణిమాల, ఆశీర్వాదమ్మ, లక్ష్మిదేవి, పద్మావతి, మేరీ సుజాత, కమలమ్మ, అరుణమ్మ, జయమ్మ, ఆదిలక్ష్మి, విమలమ్మ, వరలక్ష్మి, కిష్టమ్మ, సరళ, ఆశ్వని, స్వర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి 20 కుటుంబాలు చేరిక

**నల్లమాడ జనవరి 23 ప్రభాతవార్త**



పల్లె సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

బుక్కపట్నం మండలం గశికవారిపల్లి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 20కుటుంబాలు మంగళవారం నల్లమాడలో ఏర్పాటు చేసిన జయహో బీసీ సదస్సులో పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరు రమేష్, బోయ గంగాధర్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్దిని చూసి పార్టీలో చేరామన్నారు. రాష్ట్రం అభివృద్ది జరగాలంటే ఒక్క చంద్రబాబునాయుడితో సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో రమణ,హరి,సోము,ముని,తిరుపాల్‌లు పార్టీలో చేరారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి తమ్ముళ్లు

**ఓబుళదేవరచెరువు, జనవరి 23, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ అధినేతే నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. స్థానిక తేదాపా కార్యాలయం, మండలంలోని కొండకమర్ల తేదాపా కార్యాలయాల్లో మంగళవారం తెలుగుదేశం శ్రేణులు కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... లోకేష్ బాబు యువగళం పాదయాత్రతో ప్రజలకు చేరువయ్యారన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న అన్యాయాల్ని, అక్రమాల్ని ప్రజలకు తెలియచేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహమ్మద్, మాజీ సర్పంచ్ షఫీ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, పార్లమెంట్ తెలుగు యువత జయచంద్రారెడ్డి, బోయ సాధికార సమితి కొండే ఈశ్వరయ్య, మైనార్టీ కార్యదర్శి ఇర్షాద్, ఐటిడిపి షానవాజ్, మాజీ ఎంపిటిసి కిరేనాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గొర్ల శంకరయ్య, నాయకులు సాదిక్‌వలి, బీలే నాయక్, సంఘాల శ్రీనివాసులు, బడిశం సురేష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శ్రీరామస్వామి ఊరేగింపు



శ్రీరామస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 23 ప్రభాతవార్త**

అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని అమడగూరు కర్ణాటక సరిహద్దులో వున్న బిల్లూరులో మంగళవారం శ్రీరాములవారిని పుర వీధుల గుండా గట్టు శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయం వరకు భజన బృందం, చెక్కభజన బృందం కళాకారుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి 22వతేదీన శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి వేషధారణలతో చిన్నారుల చేత నాటక ప్రదర్శన లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు సూచించారు. ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాయిపల్లి శ్రీరామ్ స్టూడియో ప్రసాద్, నాగభూషణ, శివప్ప, సీతారాంనాయక్, సురేష్, ఉప్పరపల్లి రామచంద్ర, రామకృష్ణ, బజిడి బాష, అనిల్‌కుమార్, రాజేష్, బాయిపల్లి సోము, శంకర్, మధు, భజం శ్రీ రాజేష్, రవి, బార్ దేవేంద్ర, రామలింగారెడ్డి, సూర్య నారాయణరెడ్డి, విశ్వనాథ్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కిట్లు పంపిణీ

**అమడగూరు, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట కబడ్డీ జట్టుకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ క్రీడాకిట్లను పంపిణీ చేశారు. బుధవారం వారు పుట్టపర్తిలో జరిగే పోటీల్లో తలపడనున్నారు. అనంతరం ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ పుట్టపర్తిలో జరిగే కబడ్డీ పోటీల్లో విజయం సాధించాలని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల శివ, సురేంద్ర, శివకృష్ణ, మంజుల జయరాం, శశి, మధు, తదితరులు పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# అత్తర్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



అత్తార్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**కదిరి, జనవరి 23 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. అత్తారు కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పండుగలా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలబావిని పరిరక్షించుకోవాలి



పాల భావిని పరిశీలిస్తున్న జనసేన పార్టీ నాయకులు

**కదిరి, జనవరి 23 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి క్షీరతీర్థం (పాలబావి)ని రహదారి పనుల్లో కోల్పోకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ అధికారులు పరిరక్షించాలని జనసేన పార్టీ నాయకులు భైరవ ప్రసాద్ మంచి శివశంకరలు పేర్కొన్నారు. మంగళవారం కదిరి-హిందూపురం వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్ల వెడల్పు కార్యక్రమంలో భాగంగా పాల బావి కనుమరుగు అవుతుందని విషయంపై అధికారులు చర్యలు తీసుకుని పాలబావి వద్ద రోడ్డు విస్తరణ మార్పులు చేర్పులు చేర్చి గుడివైపుగా విస్తరణ పెంచుకుంటే సరిపోతుందన్నారు. ప్రజల భక్తుల మనోభావాలను కాపడాలని లేని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాలభావి పరిరక్షణ కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గవ్వల శ్రీనివాసులు, చిన్నపరెడ్డి, కాకర్ల రామచంద్ర, సాకే రవికుమార్, రాజేంద్ర, అంజిబాబు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**కదిరి, జనవరి 23 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కందికుంట నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకుని పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోపూరి శెట్టి చంద్రశేఖర్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, సావిత్రమ్మ, సిరాజ్, కాటం మనోజ్, బాబయ్య, రాజేంద్ర నాయుడు, గోపాల్‌నాయుడు, హైదర్‌వలి, షాన్‌వాజ్, రమణమ్మ, ప్రేమలత, ఫమిదలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బంది విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**నల్లచెరువు, జనవరి 23, ప్రభాతవార్త:**

మండలంలోని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సిపియం, సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం విజయోత్సవ సభ సిఐటియు మండల కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మంది అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 41వ రోజులుగా అనేక రకాల ఇబ్బందులు పడుతూ సమ్మె చేస్తున్న చిరుద్యోగులపై జిఓ నెంబర్ 2 సస్మా చట్టం ప్రయోగించి అనేక రకాల నోటీసులు ఇచ్చిన ధైర్యంతో ముందుకు వచ్చి సమైక్యంగా సమ్మె కొనసాగించి సమస్యలు సాధించినటుందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వివి రమణ, శివన్న, శ్రీరాములు, అలాగే సిఐటియు తనకల్లు మండల కార్యదర్శి వేమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి రమేష్, అంగన్‌వాడీ ప్రాజెక్ట్ లీడర్లు భాగ్యమ్మ, సర్వ్సతి, లక్ష్మీదేవి, పద్మావతి, కరుణమ్మ, పద్మావతి, సుజాత, మంజుల పాల్గొన్నారు.

# ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

**నల్లమాడ జనవరి 23 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ 41వ జన్మదిన వేడుకలను మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షులు ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 41కిలోల కేకును మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కేకును కట్‌చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లుపంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు చాలాగొప్పవని అదేవిధంగా రాజకీయరంగంలో సైతం ప్రజలకు సేవచేసి మంచిపేరు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

# నేడు సర్వసభ్య సమావేశానికి సమాచారం ఇవ్వని అధికారులు, ప్రజా ప్రతినిధుల

**అనంతపురం రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమాచారం ఇవ్వక పోవడంతో అటు సర్పంచులు, ఎంపిటిసీలు, మాజీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పాత్రికేయులకు ఒక్కరోజు ముందుగా సమాచారం ఇవ్వడంతో వారు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

